జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
ఆదివారం, ఫిబ్రవరి 8 , 2026 పేజీలు: 8

## ఓట్ల లెక్కింపులో నిబంధనలు
# తప్పనిసరి

-ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి
-జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి** ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా పారదర్శకంగా,సజావుగా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కౌంటింగ్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.జిల్లాపరిధిలోనినాగర్‌కర్నూల్,కల్వకుర్తి,కొల్లాపూర్ మున్సిపాలిటీల్లో ఈ నెల 13న,నిర్వహించనున్నమునిసిపల్ ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశం సమావేశ భవనంలో రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్అధికారులు,కౌంటింగ్ సూపర్‌వైజర్లు,కౌంటింగ్ సహాయకులు సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపులో పాటించాల్సిన నిబంధనలు,అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు అవగాహన కల్పించి, బ్యాలెట్ పత్రాల ఓట్ల లెక్కింపు విధానం,పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియపై మాస్టర్ ట్రైనర్ గోపాల్ నాయక్ శిక్షణ ఇచ్చి కౌంటింగ్ సిబ్బందికి సందేహాలను నివృత్తి చేశారు.

-మిగతా 2లో..

## విద్యార్థుల ఆధార్ అప్డేట్‌లపై
# కలెక్టర్ ఫోకస్

- పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలి
- పెండింగ్ బయోమెట్రిక్ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి బ్యూరో )** : జిల్లాలో ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేషన్ పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి విద్యార్థుల ఉచిత బయోమెట్రిక్ అప్డేట్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.
శనివారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. పాఠశాల విద్యాశాఖకు సంబంధించిన

-మిగతా 2లో..

## సైకిల్‌పై మంత్రి జూపల్లి
# వినూత్న ప్రచారం

### శారీరక శ్రమ-ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన

**కొల్లాపూర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి** కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వినూత్న కార్యక్రమంతో ప్రజల దృష్టిని ఆకర్షించారు. సైకిల్‌పై పట్టణ వీధుల వెంట తిరుగుతూ స శారీరక శ్రమ, మానసిక ఉల్లాసం ఆరోగ్యకర జీవనశైలి ప్రాధాన్యతను గురించి ప్రజలకు సందేశాన్ని ఇచ్చారు. నేటి ఆధునిక జీవనశైలిలో

-మిగతా 2లో..



## అన్ని సర్వేలు కాంగ్రెస్ వైపే

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

2లో



# ఓట్ల లెక్కింపులో నిబంధనలు తప్పనిసరి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ వార్డువారీగా ఓట్ల లెక్కింపు పకడ్బందీగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,ఓట్ల లెక్కింపు రోజున ఉదయం 6:00 గంటలకుసిబ్బంది తమ తమ కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని,వార్డుల వారీగా ఏర్పాటు చేసిన టేబుళ్లవద్ద పోటీలో ఉన్న అభ్యర్థుల పార్టీల గుర్తుల ప్రకారం బాక్సులను సిద్ధం చేసుకోవాలని,ప్రతి 25 ఓట్ల లెక్కింపుతో ఒక కట్టగా తయారు చేసి,చెల్లిన ఓట్లను మాత్రమే పోలైన ఓట్లను సంబంధిత అభ్యర్థి గుర్తు ఉన్న బాక్సుల్లో వేయాలని,ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభించి,అనంతరం పోలింగ్ కేంద్రాలు,వార్డుల వారీగా బ్యాలెట్ బాక్సులను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఓపెన్ చేయాలని సూచించారు.చెల్లని ఓట్లను గుర్తించే బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని, ఎన్నికలకౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా,నిబంధనమేరకు సాగాలని కలెక్టర్ ఆదేశించారు.శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ దేవ సహాయం,డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆధార్ అప్డేట్‌లపై కలెక్టర్ ఫోకస్

విద్యార్థుల ఆధార్ కవరేజ్, మ్యాండెటరీ బయోమెట్రిక్ అప్డేట్ అంశాలపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. అనాథ, ఆశ్రయం గృహాల్లో ఉన్న ప్రతి చిన్నారికి ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఆధార్ నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు.
0--6 సంవత్సరాల పిల్లల్లో జనన సర్టిఫికెట్ లేకపోవడం వల్ల నమోదు ఆలస్యం అవుతున్నట్లు గుర్తించి, జనన సర్టిఫికెట్ జారీ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు సర్టిఫికేట్ తీసుకునే సమయంలోనే ఆధార్ నమోదు చేపట్టాలని నిర్ణయించారు.
18 సంవత్సరాల పైబడిన వారి ఆధార్ ధృవీకరణ కేసులు రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో తహసీల్దార్లు రాష్ట్ర ధృవీకరణ పోర్టల్‌లో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.
సమావేశంలో సోషల్ వెల్ఫేర్, మైనారిటీ శాఖల స్కాలర్‌షిప్‌లలో ఆధార్ సమస్యలు, పీవీటీజీ సముదాయాల నమోదు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల కొత్త నమోదు మరియు జెండర్ అప్డేట్, 100 సంవత్సరాలు పైబడిన వారి ఆధార్ ధృవీకరణ వంటి అంశాలపై కూడా చర్చించారు.
జిల్లాలో ప్రస్తుతం మీసేవ, సీఎస్సీ, పోస్టల్, బ్యాంకులు, పాఠశాల విద్యాశాఖల ద్వారా వివిధ మండలాల్లో కలిపి 118 ఆధార్ నమోదు/అప్డేట్ కేంద్రాలు పనిచేస్తున్నట్లు అధికారులు వివరించారు. తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు, పిహెచ్‌సీలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న శాశ్వత కేంద్రాల పనితీరును సమీక్షించి, పనిచేయని కేంద్రాలను తక్షణం ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అడ్డాకల్, భూత్పూర్, మూసాపేట, మహబూబ్‌నగర్ రూరల్, మహమ్మదాబాద్, కౌకుంట్ల మండలాల్లో కొత్త శాశ్వత ఆధార్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.
ప్రభుత్వ పథకాలు, పరీక్షలు, ఇతర సేవల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి పౌరుడు తన ఆధార్ నమోదు, అప్డేట్ పూర్తి చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, తెలంగాణ ఆధార్ ప్రాజెక్ట్ అధికారి నరేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి జరీనా బేగం, సీపీఓ రవీందర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్, పోలీస్, పోస్టల్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా నిర్వహించాలి,

## లెక్కింపు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్త పడాలి. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.

**వనపర్తి ఫిబ్రవరి 7.**

మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా నిర్వహించాలని, లెక్కింపు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్త పడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం వనపర్తి జిల్లా ఐడిఓసి మీటింగ్ హాల్‌లో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియపై కౌంటింగ్ సూపర్‌వైజర్లు మరియు అసిస్టెంట్లకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కౌంటింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా నిర్వహించాలని, లెక్కింపు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. చెల్లుబాటు అయ్యే ఓట్లను చాలా జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. ఒకసారి రిటర్నింగ్ అధికారి ఏదైనా ఓటును ఇన్వాల్యూడ్ ఓటుగా పరిగణిస్తే , దానిని మళ్ళీ పరిగణనలోకి తీసుకోకూడదని చెప్పారు. అభ్యర్థులు సరైన కారణాలతో లిఖితపూర్వక నోటీసు ఇచ్చినప్పుడు మాత్రమే రీ-కౌంటింగ్‌పై నిర్ణయం తీసుకోవాలని, దీనిపై తుది నిర్ణయం రిటర్నింగ్ అధికారిదేనని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి అభ్యర్థి తరపున ఒక వ్యక్తికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ, కౌంటింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో టిఓటి శ్రీనివాసులు, ఆర్వోలు, ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## సైకిల్‌పై మంత్రి జూపల్లి

# వినూత్న ప్రచారం



వాహనాలపై అధిక ఆధారపడటం వల్ల శారీరక శ్రమ తగ్గి అనేక రకాల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు అలాంటి పరిస్థితుల్లో సైకిల్ ప్రయాణం వంటి సాధారణ అలవాట్లు శరీర దృఢత్వంతో పాటు మనసుకు ఆనందాన్ని అందిస్తాయని తెలిపారు.సైకిల్ వినియోగం ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా కాలుష్య నియంత్రణకు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని మంత్రి అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో సాధ్యమైనంతవరకు సైకిల్‌ను వినియోగించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు యువత రైతులు తమ దైనందిన జీవితంలో సైకిల్ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. మంత్రి చేపట్టిన ఈ వినూత్న ప్రచారానికి పట్టణ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

# అన్ని సర్వేలు కాంగ్రెస్ వైపే

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని సర్వేలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బోయనపల్లి తూర్పు 17వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఫహీం సుల్తానాకు మద్దతుగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహబూబ్ నగర్‌ను మున్సిపల్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చేసుకున్నామని, ఆ తరువాత నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. నగరవ్యాప్తంగా సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, హైమాస్ట్ విద్యుత్ దీపాల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి, మహిళా సంఘాల భవనాల నిర్మాణం వంటి అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అధిక నిధులు మంజూరు అవుతాయని, తద్వారా మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మన మట్టి బిడ్డగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండడం మహబూబ్ నగర్‌కు అదృష్టమని, ఆయన ఆశీస్సులతో అభివృద్ధికి విస్తృత అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే గారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా పాషా, తఖి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 11 నాడు స్థానిక సెలవ

**వనపర్తి ఫిబ్రవరి 7.**

వనపర్తి జిల్లాలోని మున్సిపాలిటీలకు జరగనున్న రెండో సాధారణ ఎన్నికల దృష్ట్యా, పోలింగ్ రోజైన ఫిబ్రవరి 11 నాడు స్థానిక సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11 తేదీన మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో ఈ స్థానిక సెలవును ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలు జరగనున్న వనపర్తి జిల్లాలోని వనపర్తి, కొత్తకోట, పెబ్బేరు, ఆత్మకూరు, అమరచింత 5 మున్సిపాలిటీల పరిధిలో ఈ సెలవు వర్తిస్తుందన్నారు. పోలింగ్ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ విద్యాసంస్థలతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలకు (పాఠశాలలు మరియు కళాశాలలు) సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు ఎటువంటి ఆటంకం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# డబల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం

- 15 వార్డులో తెప్ప గాయత్రి ముందంజ
- ప్రచారంలో దూసుకెళ్తున్న తెప్ప విష్ణు
- కౌన్సిలర్లుగా ఒక్కమారు అవకాశం ఇవ్వండి
- కాలనీని అభివృద్ధి చేసి చూపెట్టుతం
- 15..23 వార్డుల ఇంచార్జ్ జిల్లా అధ్యక్షురాలు బల్మూరి జానకి





**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు 15వ వార్డు బిజెపి అభ్యర్థులైన తెప్ప జానకి తెప్పా విష్ణు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఈ సందర్భంగా వార్డుల ఇంచార్జ్ బల్మూరి జానకి కౌన్సిలర్ అభ్యర్థులు తెప్ప గాయత్రి తెప్ప విష్ణు వారు మాట్లాడుతూ. రాష్ట్రాలు గాని,పట్టణాలు గానీ నగరాలు అభివృద్ధి చెందాలంటే అది కేవలం డబల్ ఇంజన్ బిజెపి సర్కార్ తోనే సాధ్యం అవుతుంది అని ఈ సందర్భంగా వారు వ్యాఖ్యానించారు. కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యలైన సిసి రోడ్స్, డ్రైనేజ్ స్ట్రీట్ లైట్ ల మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు. కటిక దరిద్రంలో జీవిస్తున్న పేదలకు ఆవాస్ యోజన స్కీం ద్వారా లక్ష రూపాయల వరకు లోన్లు ఇప్పిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటు లేక ఎన్నో ప్రాణాలు గాలిలో హరిస్తున్నాయని ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు అందుబాటులో లేకపోవడం అందుబాటులో ఉన్న రెఫెర్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా వార్డులలో ప్రత్యేక దృష్టి సాధించి వారికి ఉపాధి కల్పించే దిశగా బిజెపి పార్టీ అండదండలుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒక్క మారు కౌన్సిలర్గా తమను కాలనీవాసులు ఆశీర్వదించి తమ అమూల్యమైన ఓటు కమలం గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాలనీవాసులకు కౌన్సిలర్ అభ్యర్థులు ఇంచార్జ్ బల్మూరి జానకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు, బల్మూరి జానకి, స్టేట్ కౌన్సిల్ సభ్యుడుబుసిరెడ్డి సుబ్బారెడ్డి, బీసీ మోర్చా ఇంచార్జ్ బాలకృష్ణ యాదవ్, నాయకులు మంజుల మహేశ్వరి లోహిత్ రెడ్డి ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలానికి పాదయాత్ర గా బయలు దేరిన శివ స్వాములు





**ధన్వాడ ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి)**

నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని మంత్రోనిపల్లి గ్రామంలో శనివారం శివ స్వాములు శివ భక్తులు శ్రీశైలం మహాక్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరారు ప్రతి సంవత్సరం సంప్రదాయంగా నిర్వహించే ఈ శివ స్వాముల పాదయాత్ర ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమైంది

ఈ పాదయాత్రలో శివ స్వాములతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు ఉదయం నుంచే గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది శివ నామస్మరణతో హర హర మహాదేవ నినాదాలతో గ్రామ వీధులు మార్మోగాయి గ్రామ మహిళలు భజనలతో పాటు సంప్రదాయ పద్ధతిలో బొడ్డెమలు వేసి శివ స్వాములను ఘనంగా సాగనంపారుపాదయాత్ర ప్రారంభానికి ముందు స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామ పెద్దలు యువకులు భక్తులు స్వాములకు ఆశీర్వాదాలు కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా శివ స్వాములు గ్రామ ప్రజల క్షేమం పంటలు సమృద్ధిగా పండాలని సుఖసంతోషాలతో ఉండాలని శివుని ప్రార్థించినట్లు తెలిపారుఈ కార్యక్రమానికి గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పాదయాత్రను విజయవంతం చేశారు భక్తుల పాల్గొనడంతో మంత్రోనిపల్లి గ్రామం శివ భక్తితో ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

### మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్

**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి ఫిబ్రవరి07:**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేయాలనే జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ (ఖ్రూ) ఆదేశాల మేరకు మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎస్ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల సందర్భంగా బైక్‌పై అక్రమంగా నగదు తరలిస్తున్న చిన్న పసులాబాద్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు.అతని వద్ద నుంచి రూ.1,30,000/- నగదును స్వాధీనం చేసుకుని,ఎన్నికల నిబంధనల ప్రకారం సీజ్ చేసి సంబంధిత గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.అదేవిధంగా వాహనాల తనిఖీల సమయంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 21 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసి, మొత్తం రూ.11,500/- జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ,మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా,పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అనుమానాస్పదంగా నగదు లేదా వస్తువులు తరలించరాదని హెచ్చరించారు.అలాగే వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ,హెల్మెట్ ధరించి,ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంతవరకు వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని,నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ స్పష్టం చేశారు.



## కాంగ్రెస్ పార్టీకి.. సంక్షేమ ఫలాలే శ్రీరామరక్ష

### ఏడవ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

### - ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

పేదింటి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ ఫలాలు, అందుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి సంక్షేమ ఫలాలే శ్రీరామరక్షగా నిలుస్తాయని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ఏడో, ఎనిమిది వార్డులో బరిలో ఉన్న అభ్యర్థులతో కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అనంత అలివేలమ్మ బాదం రమేష్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాలనీ వాసులకు కోరారు. కాలనీలో ఉన్న సమస్యలను విడుదలవారీగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో రెండేళ్ల కాలంలో సంక్షేమ ఫలాలు అయినా రైతు భరోసా, ఆరోగ్యశ్రీ,,మహాలక్ష్మి, గృహజ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం బట్టి పథకాలను అమలు చేస్తామని ప్రచారంలో భాగంగా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా పట్టణ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వేసవికాలంలో నీటి సమస్యల నివారణపై ఖాజీపూర్ లో గ్రామసభ

**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి ఫిబ్రవరి07**

:మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో రానున్న ఎండాకాలంలో తలెత్తే త్రాగునీటి సమస్యల నివారణపై శనివారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామసభలో పాల్గొన్న ఎంపీడీవో రామన్న,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చేన్నయ్య మాట్లాడుతూ,వేసవిలో గ్రామాల్లో త్రాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఎండాకాలంలో నీటి సమస్యలు తలెత్తే గ్రామాలను ముందుగానే గుర్తించి, అవసరమైన ప్రాంతాల్లో అదనపు బోర్లు ఏర్పాటు చేయడం, ఉన్న బోర్లకు ఎక్స్‌టెన్షన్ పైపులైన్లు వేయడం, నల్లాలకు ఆన్--ఆఫ్ ఫిట్టింగ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.గ్రామస్తులకు త్రాగునీటి ఇబ్బందులు ఎదురుకాకుండా సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.గ్రామసభలో ప్రజలు లేవనెత్తిన సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎండి.షాజిల్,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చేన్నయ్య,ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ ఎం.సాయప్ప,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు కె.గోవిందు, బి.శాంతకుమార్, కె.బాలకృష్ణ,గ్రామస్థులు కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ కుమారు స్వామితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇంటింటి ప్రచారంతో దూసుకెళ్తున్న షేక్ ఉమర్

- 30వ డివిజన్‌లో తహేసిన్ సుల్తానాకు పెరుగుతున్న ప్రజా మద్దతు
- స్వతంత్ర అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కాలనీల్లో జోరుగా ప్రచారం



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 30వ డివిజన్‌లో స్వతంత్ర కార్పొరేటర్ అభ్యర్థి తహేసిన్ సుల్తానా తరఫున ఆమె భర్త షేక్ ఉమర్ నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతోంది. డివిజన్ అంతటా కాలనీలు, గల్లీలు, వీధులు తిరుగుతూ ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్న ఆయనకు ఓటర్ల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రచారంలో భాగంగా షేక్ ఉమర్ ప్రజల సమస్యలను ఓర్పుతో వింటూ తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల లోపాలను తెలుసుకుంటున్నారు. ఇప్పటివరకు జరిగిన నిర్లక్ష్యాన్ని కార్పొరేషన్‌లో ప్రాధాన్యంగా పరిష్కరిస్తామని హామీ ఇస్తూ ప్రజల్లో నమ్మకం కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా షేక్ ఉమర్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధే తమ ఏకైక లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా నిజాయితీతో పనిచేసే నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే, సమస్య వచ్చిన వెంటనే స్పందించే కార్పొరేటర్‌గా తహేసిన్ సుల్తానా నిలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మహిళలు, యువత, పేదలు, మైనారిటీలు సహా అన్ని వర్గాల సంక్షేమమే తమ ప్రాధాన్యమని తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాలు, పేద కుటుంబాలకు సహాయం వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని ఆయన వెల్లడించారు. ఈ ఎన్నికల్లో ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేసి తహేసిన్ సుల్తానాను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇంటింటి ప్రచారంలో మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ మద్దతు తెలుపుతుండటంతో 30వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి గెలుపుపై విశ్వాసం పెరుగుతోంది. షేక్ ఉమర్ సాగిస్తున్న ప్రజాముఖ ప్రచారం ఎన్నికల ఫలితాల్లో కీలక పాత్ర పోషించే అవకాశముందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ఐజ చైర్మెన్ పీఠం కాంగ్రెస్‌దే అంటున్న సర్వేలు





**ఐజా (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 07**
:జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ మున్సిపాలిటీ నియోజకవర్గంలోని అతిపెద్ద మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగుతుంది. అందులో భాగంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ ఐజ పట్టణంలో ప్రతిరోజు ప్రచారంలో పాల్గొంటూ అభ్యర్థులను బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని మాట్లాడుతూ ..కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వం వల్లనే ఐజా పట్టణ అభివృద్ధి సాధ్యమని ఐతే పట్టణ అభివృద్ధి కొరకు 20 కోట్ల రూపాయలు మంజూరు చేసామని త్వరలోనే ఐజా పట్టణం ఐదా మున్సిపాలిటీ అత్యంత సుందరంగా మారబోతుందని సంపత్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీని కాదని ఇతర పార్టీలకు ఓటు వేసి అభివృద్ధిని దూరం చేసుకోవధని రాష్ట్రంలో అధికార పార్టీ రేవంత్ రెడ్డి అధికారంలో ఉన్నందువల్ల అలంపూర్ నియోజకవర్గంలో న నిధులకు కొరత ఉండదని తెలిపారు.ఐజ మున్సిపాలిటీ అలంపూర్ నియోజకవర్గానికి ఒక వ్యాపార కేంద్రంగా అతిపెద్ద పట్టణంగా అవబోతున్న తరుణంలో ప్రజలు అంతా ఆలోచన తో విజ్ఞత తో ఓటు వేసి ఐజ పట్టణ అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐజ మున్సిపాలిటీ అబ్జర్వర్, కేతుర్ వెంకటేష్,రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి,సింగిల్ విండో మాజీ చైర్మన్ సంకపురం రాముడు,ఐజ మండల అధ్యక్షులు జయన్న, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్ గౌడ్,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# 28వ డివిజన్‌లో మారుతున్న స్వరం

- ప్రజల మధ్యకు అహ్మద్ అలీ సన ప్రచారం
- ఆపిల్ గుర్తుకు పెరుగుతున్న ఆదరణ
- స్వతంత్ర అభ్యర్థి సారియా తబస్సుమ్ సహాబాకు అనుకూల స్పందన

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి ) :**
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 28వ డివిజన్‌లో స్వతంత్ర కార్పొరేటర్ అభ్యర్థి సారియా తబస్సుమ్ సహాబా ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటోంది. ఆమె తరఫున భర్త అహ్మద్ అలీ సన నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం డివిజన్ అంతటా ప్రజల్లో చైతన్యం రేకెత్తిస్తోంది. కాలనీలు, గల్లీలు, వీధులు తిరుగుతూ ప్రతి ఇంటిని సందర్శిస్తున్న అహ్మద్ అలీ సన ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల లోపాలను ఓర్పుతో వింటూ, వాటిని కార్పొరేషన్‌లో ప్రాధాన్యంగా పరిష్కరిస్తామని భరోసా ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే, సమస్య వచ్చిన వెంటనే స్పందించే కార్పొరేటర్‌గా సారియా తబస్సుమ్ సహాబా నిలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మహిళలు, యువత, పేద వర్గాల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన తరువాత 28వ డివిజన్ అభివృద్ధికి పారదర్శకంగా పనిచేస్తామని, ఈ ఎన్నికల్లో ఆపిల్ గుర్తుకు ఓటు వేసి సారియా తబస్సుమ్ సహాబాను భారీ మెజారిటీతో గెలిపించాలని అహ్మద్ అలీ సన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఇంటింటి ప్రచారంలో మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ మద్దతు తెలుపుతుండటంతో 28వ డివిజన్‌లో మార్పు కోరుతున్న స్వరం మరింత బలపడుతోంది. ఈ ప్రజాముఖ ప్రచారం ఎన్నికల ఫలితాల్లో కీలకంగా మారే అవకాశముందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



# సేవలకు గౌరవ వందనం..

- డా. ఎం.ఏ. ఫహీంకు ఘన పదవీ విరమణ సన్మానం
- 17 ఏళ్ల పాటు ఆయుష్ విభాగంలో విశిష్ట సేవలు
- సహచరుల ప్రశంసల వెల్లువ



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
నిజామియా టి.బి. కళాశాలలో చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా సేవలందించి జనవరి 31న పదవీ విరమణ పొందిన డా. ఎం.ఏ. ఫహీంకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆయుర్వేద వైద్యశాలలో ఘన సన్మానం నిర్వహించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయూష్ జిల్లా వైద్యాధికారుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది.
డా. ఫహీం మహబూబ్‌నగర్ జిల్లాలో ఆయుష్ మెడికల్ కళాశాలలో సుమారు 17 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలు అందించి, వైద్యరంగ అభివృద్ధికి కృషి చేశారని అధికారులు కొనియాడారు. రోగుల పట్ల ఆయన చూపిన మానవతా దృక్పథం, పరిపాలనలో నిబద్ధత, సహచరులతో సౌహార్దత ప్రత్యేకంగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. యం. చంద్రశేఖర్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. రూత్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. సురేష్ చౌహన్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ మేనేజర్ తదితరులు పాల్గొని డా. ఫహీంను శాలువాతో సత్కరించి స్మారక చిహ్నం అందజేశారు.
వైద్యాధికారులు, సిబ్బంది, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డా. ఫహీం సేవలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పలువురు ఆకాంక్షించారు.

# చదరంగంలో చిన్నంబావి విద్యార్థి సత్తా

సీఎం కప్ పోటీల్లో వరుణ్ తేజ్‌కు ద్వితీయ స్థానం



**చిన్నంబావి, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):**
కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు శనివారం కొల్లాపూర్ మినీ స్టేడియంలో ఉత్సాహంగా కొనసాగాయి. వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారులు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో భాగంగా నిర్వహించిన చదరంగం (చెస్) విభాగంలో చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దమారూర్ గ్రామానికి చెందిన జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి అనుకలి వరుణ్ తేజ్ అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించాడు. తీవ్ర పోటీ మధ్యలోనూ సమయపాలన, మేధస్సు, సహనాన్ని చాటుతూ చివరి రౌండ్ వరకూ ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చిన వరుణ్ తేజ్ తన ఆటతీరుతో అందరి ప్రశంసలు అందుకున్నాడు. ఈ విజయం పాఠశాలకే కాకుండా పెద్దమారూర్ గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.
విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. వరుణ్ తేజ్ సాధించిన విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, పీఈటీ యాదయ్యతో పాటు పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

- ఈ నెల 9 నుండి ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించారు

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనల ప్రకారంగా సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఒరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు.మీడియా యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.జిల్లా స్థాయిలో



ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు.

# 30వ డివిజన్‌లో బీఎస్పీ అభ్యర్థి ఖాజా బీ ఇంటింటి ప్రచారం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 7 : ( ప్రజా జ్యోతి) మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 30వ డివిజన్‌లో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థి ఖాజా బీ ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. కుమారుడు జబ్బార్‌తో కలిసి డివిజన్ పరిధిలోని కాలనీలు, గల్లీలు, వీధులు తిరుగుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను నేరుగా కలుసుకుంటున్నారు.ప్రజల సమస్యలను తెలుసుకుంటూ తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల లోపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఖాజా బీ తెలిపారు. ఎన్నికల గుర్తైన ఏనుగు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. డివిజన్ సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను కార్పొరేషన్‌లో బలంగా వినిపించే నాయకత్వం అవసరమని, ఆ బాధ్యతను ఖాజా బీ సమర్థంగా నిర్వర్తిస్తారని అన్నారు. బీఎస్పీ సిద్ధాంతాలకు అనుగుణంగా పేదలు, మహిళలు, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడతామని పేర్కొన్నారు.ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి సానుకూల స్పందన



లభిస్తోందని, మార్పు కోరుకుంటున్న ఓటర్లు ఏనుగు గుర్తుకు మద్దతు తెలుపుతున్నారని పార్టీ శ్రేణులు వెల్లడించాయి. 30వ డివిజన్‌లో సాగుతున్న ఈ ప్రచారం బీఎస్పీ అభ్యర్థి ఖాజా బీకి బలమైన ఊతమని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# 29వ డివిజన్‌లో బీఆర్ఎస్ ప్రచార జోరు

- కారు గుర్తుతో రాహత్ సుల్తానాకు బలపడుతున్న మద్దతు

-ఇంటింటి ప్రచారంలో అఫ్సర్ దూకుడు

- అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యమంటూ హామీలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 29వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి రాహత్ సుల్తానా ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఆమె తరఫున భర్త అఫ్సర్ నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం డివిజన్ వ్యాప్తంగా ప్రజల్లో విశేష స్పందన రాబడుతోంది. కాలనీలు, గల్లీలు, వీధులు తిరుగుతూ ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుంటున్న అఫ్సర్, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పేదల సంక్షేమం, మహిళల సాధికారత వంటి అంశాల్లో ప్రభుత్వం చేసిన పనులను గుర్తుచేశారు. రాహత్ సుల్తానా కార్పొరేటర్‌గా ఎన్నికైతే 29వ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తారని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి సమస్యలను కార్పొరేషన్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందిస్తామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రాహత్



సుల్తానాను భారీ మెజారిటీతో గెలిపించాలని అఫ్సర్ ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఇంటింటి ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. 29వ డివిజన్‌లో కారు గుర్తుకు పెరుగుతున్న ఆదరణతో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుపై నమ్మకం మరింత బలపడుతోందని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగాలి

- జోనల్ అధికారులకు అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ శిక్షణ

- బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచన



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల్లో జోనల్ అధికారులుగా నియమితులైన ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో జోనల్ అధికారులు కీలక పాత్ర పోషిస్తారని, బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రతి కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించాలని సూచించారు. సిబ్బందికి కావాల్సిన అన్ని సదుపాయాలు సమకూర్చి, ఎలాంటి అవాంతరాలు లేకుండా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలు, సమయపాలన, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అనుకూల వాతావరణం కల్పించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీఈవో ప్రవీణ్ కుమార్, సీఎంవో సుధాకర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా :కే.మంజుల మల్లేష్

మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి07: మద్దూర్ మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కే.మంజుల మల్లేష్ ప్రజలను ఆశీర్వదించాలని కోరారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా చేపడతామని పేర్కొన్నారు.ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,నిరంతరం అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.స్థానికంగానే ఉంటూ ప్రతి రోజు ప్రజల్లోనే ఉంటానని,8వ వార్డును తన కుటుంబంగా భావిస్తానని చెప్పారు.ఎవరికి ఏ ఆపద వచ్చినా తక్షణమే స్పందిస్తానని, 8వ వార్డును ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేస్తానని కే.మంజుల మల్లేష్ స్పష్టం చేశారు.శనివారం 8వ వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు,కార్యక్రమాలను తనదైన శైలిలో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,యువకులు,ఇన్‌చార్జి సర్పంచులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేయాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు.



## జైలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

-ఖైదీలకు అన్ని వసతులు కల్పించాలి

-ఖైదీలకు నాణ్యమైన పౌష్టికాహారం ఇవ్వాలి

-చీఫ్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మధుసూదన్ రావు

నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 07ప్రజా జ్యోతి కల్వకుర్తి పట్టణంలోని సబ్ జైలును డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఏ. శ్రీదేవి ఆదేశాల మేరకు శనివారం చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మధుసూదన్ రావు,డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పవనశేష సాయిలుసందర్శించారు.ఈ సందర్భంగా వారు ఖైదీలతోమాట్లాడుతూ వారికి కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరైన న్యాయవాదిని నియమించుకునే స్తోమతలేని వారుంటే మా సంస్థతరపున ప్రభుత్వ న్యాయవాదిని నియమిస్తామనిఅన్నారు.అనంతరం జైలుపరిసరాలను,వంట గదిని పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేగా చూడాలని సూపరింటెండెంట్ కు ఆదేశించారు.ఈకార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్,సంస్థ ఉద్యోగులు రాజు,కీర్తి పాల్గొన్నారు.



# పదో తరగతిలో 100 శాతం ఫలితాలే లక్ష్యం

## – ప్రతి విద్యార్థి ఉత్తీర్ణతకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి






**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి మెరుగైన ఫలితాలు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విద్యాశాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని అన్ని మండలాల విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సమక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చదువుతున్న ప్రతి పదవ తరగతి విద్యార్థి తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలన్నారు. వంద శాతం ఫలితాలే లక్ష్యంగా ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సబ్జెక్ట్ ఉపాధ్యాయులు పాఠశాల వారీగా, సబ్జెక్ట్ వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల రోజుల పాటు ఎలాంటి ప్రణాళికతో ముందుకు సాగుతారో నివేదిక రూపంలో సమర్పించాలని సూచించారు.పదో తరగతి పాస్ కాకపోతే విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం పడుతుందని, అందువల్ల ఉపాధ్యాయులు బాధ్యతగా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మాత్రమే కాకుండా, వాటిని మించేలా పనితీరు ఉండాలని స్పష్టం చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, తరచూ గైర్హాజరు అయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి హాజరు శాతం పెంచాలని సూచించారు. ముఖ్యంగా గణితం, భౌతిక శాస్త్రం, సైన్స్ వంటి సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ఎస్ఎ –1 పరీక్షల్లో తక్కువ ఫలితాలు సాధించిన పాఠశాలలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు అవసరమైతే నెల రోజుల పాటు హాస్టల్ వసతి కల్పించాలని, కేజీబీవీ పాఠశాలలు ఎట్టి పరిస్థితుల్లోనూ 100 శాతం ఫలితాలు సాధించాలని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రాక్టీస్ మెటీరియల్, మోడల్ పేపర్లతో సాధన చేయించాలని సూచించారు. గ్రామ పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాలతో సమన్వయం చేసి విద్యార్థుల హాజరు పెంచే చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల విద్యాధికారులు ప్రతి పాఠశాలను సందర్శించి పురోగతిని పర్యవేక్షించాలని, ప్రీ–మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల కుల, ఆదాయ ధ్రువపత్రాల కోసం తహశీల్దార్లతో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ ప్రశాంత్, జీసిడివో అశ్రాఖాద్రి, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## 40, 57 డివిజన్ అభ్యర్థులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ మద్దతు ప్రచారం



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార వేగం పెంచింది. 40వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి సీజే పూజిత, 57వ డివిజన్ అభ్యర్థి ఎంపీ ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా ఎర్ర సత్యం చౌరస్తాలో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి పనిచేస్తుందని, మౌలిక వసతుల విస్తరణ, డ్రైనేజీ, తాగునీరు, రోడ్ల అభివృద్ధి వంటి అంశాల్లో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని తెలిపారు.డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల ఆశయాల సాధన కాంగ్రెస్‌తోనే సాధ్యమని, అభివృద్ధి, పారదర్శక పాలన కోసం కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్, బుద్ధారం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. కాలనీల్లో కాంగ్రెస్ శ్రేణుల సందడి నెలకొంది.

# రామన్న ఆశయాలు కొనసాగిస్తాం





## పుట్ట రాముడు ద్వితీయ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు

**చిన్నంబావి, ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి)**
కొల్లాపూర్ తాలూకాలో బహుజన ఉద్యమానికి వెలుగుదివ్వెన నాయకుడు, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన సింగోటం రామన్న (పుట్ట రాముడు) ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని కొల్లాపూర్ తెనుగొల్ల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు శివప్రసాద్ మాట్లాడుతూ,"సింగోటం రామన్న అనతి కాలంలోనే బహుజన జాతికి ఆశాజ్యోతిగా ఎదిగి, కొల్లాపూర్ తాలూకాలో ఒక వెలుగు వెలిగించారు. ఇంకా కొంతకాలం బతికి ఉండాల్సింది.బహుజనుల ఆశయాల సాధన కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిది" అని గుర్తు చేసుకున్నారు.రామన్న ఈ రోజు మన మధ్య లేకపోవడం తీరని లోటని కొల్లాపూర్ సొసైటీ అధ్యక్షులు ఉరి సుధాకర్ గారు వేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, రామన్న చూపిన మార్గాన్ని యువత కొనసాగించాలని, బహుజనుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోనర్సాయిపల్లి సొసైటీ అధ్యక్షులు, కోడేరు మండల కమిటీ ప్రధాన కార్యదర్శి భయ్యా నాగరాజు,మారేడుమాన్ దిన్నె సొసైటీ అధ్యక్షులు, తాలూకా కమిటీ కార్యదర్శి పెబ్బేటి రేణయ్య,కొప్పునూరు సంఘం అధ్యక్షులు, తాలూకా కమిటీ ఉపాధ్యక్షులు తెలుగు మధు,కొమ్ము,ఆంజ నేయులు,రాయినిపల్లి సొసైటీ అధ్యక్షులు జింకల.శ్రీనివాసులు,తాలూకా కమిటీ ప్రధాన కార్యదర్శి బొలమోని ధర్మేష్,సొసైటీ సభ్యులు తాళ్ళ వేణుగోపాల స్వామి తదితరులు పాల్గొని రామన్నకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రామన్న ఆశయాలు, బహుజన ఉద్యమానికి ఆయన చేసిన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమం చివర్లో రెండు నిమిషాలు మౌనం పాటించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## హామీలు అమలు చేయని కాంగ్రెస్‌కు మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదు

### బీఆర్ఎస్ యువ నేత కురువ నవీన్ విమర్శ



**ధన్వాడ ఫిబ్రవరి7(ప్రజా జ్యోతి)**
ఆరు గ్యారెంటీలు 120 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాల కాలంలో కనీసం మూడు గ్యారెంటీలు అరవై హామీలను కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని బీఆర్ఎస్ యువ నాయకుడు కురువ నవీన్ అన్నారు హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని ఆయన వ్యాఖ్యానించారు
శనివారం ధన్వాడలో విడుదల చేసిన ప్రకటనలో కురువ నవీన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతి మహిళకు నెలకు రూ 2,500 అందిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఆ హామీ అమలుకాకపోవడం ప్రజాద్రోహమేనని విమర్శించారు అలాగే నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం విస్మరించి మాటలతోనే కాలం వెళ్లదీస్తోందని మండిపడ్డారు
ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని వంచించిందని ఆయన ఆరోపించారు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇవ్వలేని పరిస్థితిలో మున్సిపల్ ఎన్నికల్లో మళ్లీ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని అన్నారు ఇప్పటివరకు అమలు చేసిన హామీల వివరాలతో కూడిన శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు
కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాటలకు కాదు పనులకు ఓటు వేయాలని కురువ నవీన్ పిలుపునిచ్చారు


## దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 07ప్రజా జ్యోతి**
తెలకపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో నివాసముంటున్న గుమ్మం రాములమ్మ అనే మహిళపై దాడి చేసి బంగారు ఆభరణాలను దోచుకెళ్లిన నిందితుడు సూర్య అలియాస్ శ్రీను అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీ.ఐ శ్రీనివాస్ రెడ్డి శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపి దొంగతనానికి సంబంధించిన వివరాలను వెల్లడించారునిందితుడి వద్ద ఉన్న బంగారు,వెండిఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లుసి.ఐ వెల్లడించారు.



# కొల్లాపూర్ మున్సిపాలిటీ గడ్డమీద కాషాయం జెండా ఎగరవేస్తాం





**బంకల సాయి కర్ణ రెండో వార్డు అభ్యర్థి**

**భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు**

**కొల్లాపూర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పిసిపాలిటీ వార్డులలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను 19 వార్డులు గెలిపించే విధ ము వద్దకు కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు వివరిస్తూ భారతీయ జనతా పార్టీ జెండా కొల్లాపూర్ మున్సిపల్ కోటపై కమలం పువ్వు జెండా ఎగరడం ఖాయమని వివరించారు. కేంద్ర ప్రభుత్వం తోని మునిసిపాలిటీ అభివృద్ధి చెందుతుంది రైల్వే మార్గం వెయ్యి మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే పరిశ్రమలు భారతీయ జనతా పార్టీ తీసుకువస్తదని వార్డులో ప్రచారంలో ప్రజలకు భరోసా ఇచ్చారు. బిజెపి పార్టీ అభ్య ర్థులను గెలిపించిన పేదింటి ఆడపిల్లలకు పెళ్లిళ్లలో వస్తే మెట్టెలు భారతీయ జనతా పార్టీ తరపున మీకు ఆర్థిక సహాయం ఆనందిస్తాం. పదవ తరగతి పాసై చదువులకు ఇబ్బంది పడే పేదింటి ఆడపిల్లలకు సంవత్సరానికి స్కాలర్షిప్ 5000 ఆర్థిక సహాయం భారతీయ జనతా పార్టీ అందిస్తుంది. డిగ్రీ అయిపోయి ఉద్యోగం కోసం వెతుకుతూ నిరుద్యోగిగా మిగిలిపోయిన యువతికి సంవత్సరానికి 2000 స్కాలర్షిప్ ఆర్థిక సహాయం భారతీయ జనతా పార్టీ తరఫున అందిస్తాం. భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు 19 వార్డులలో ఏ వార్డులో గెలిచిన ఆ వార్డుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా వాది లక్షలతో వార్డు అభివృద్ధి పనులను భారత రాష్ట్ర సమితి పార్టీ చేపడుతుంది. కరోనా టైము మా ప్రియతమ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నా దేశ ప్రజలు అన్నమో రామచంద్రా అని హరిగోశలు పడకూడదు అనే పట్టుదల సంకల్పంతో ఉచితంగా నాటి నుండి నేటి వరకు రేషన్ షాపులో కేంద్ర ప్రభుత్వం బియ్యాన్ని సరఫరా చేస్తూనే ఉన్నది ఒక్కసారి ఆలోచన చేయండి ఆత్మవిశ్లేషణతో ధైర్యంతో కమలం పువ్వు పై ఓటు వేసి బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కొల్లాపూర్ మునిసిపల్ పరిధి లో 19 వార్డుల లో ఉన్న ఆడపడుచులకు అన్నదమ్ములకు ఆత్మీయ అభిమానులకు విజ్ఞప్తి. నాగర్ కర్నూల్ జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి ఎల్లేని. సుధాకర్ రావు. పేదోడు రాజకీయం చేయకూడదా కొంత మంద అంటున్నారు, డబ్బులు ఇచ్చి ఓట్లు కొనలేడు నిజమే మీ ఓట్లు కొనడానికి మా దగ్గర డబ్బులు లేవు. కానీ మీ బాధను అర్థం చేసుకునే మనసు మా దగ్గర ఉన్నది, కొల్లాపూర్ పట్టణలో మీ సమస్యల కోసం పోరాడే ధీర్యం మా దగ్గర ఉన్నది కానీ మిమ్ములను డబ్బుతో కాదు నిజాయితీతో నమ్మకంతో సేవతోనే మీ మనసులను భారతీయ జనతా పార్టీ గెలుచుకుంటుంది. కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఒక్కసారి ఆలోచించండి.ప్రాభివృద్ధికి పట్టం కడదాం విద్యా వంతులు మేధావులు అభ్యర్థులుగా నిలబడ్డారు వారికి ఒక్కసారి అవకాశం కల్పించండి. భారతీయ జనతా పార్టీ ప్రజల కోసం పనిచేయాలని కసి పట్టుదలతో విద్యార్థులు మీ ముందుకు వచ్చారు ఆశీర్వదించండి ఓటర్ మహాశయులారా, 10 సంవత్సరాలుగా కొల్లాపూర్లో ఏ పదవి మాకు లేకపోయినా అధికారాలు లేకపోయినా ప్రజల తరఫున ప్రశ్నించేది భారతీయ జనతా పార్టీ.

# ఎవరికి ఆపద వచ్చినా అండగా నిలుస్తాం.

## పుల్గర్ చర్ల గ్రామ యువకులు

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన వడ్డే పసుపుల ఎల్ల స్వామి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడం గ్రామంలో త్రీవ విషాదాన్ని నింపింది కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయిన పరిస్థితులలో ఉన్నవారి పరిస్థితిని తెలుసుకున్న గ్రామ యువకులు వెంటనే స్పందించారు గ్రామ సర్పంచ్ బత్తుల బాలరాజు ఆధ్వర్యంలో సమావేశమై మానవ దృక్పథంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు దీంతో గ్రామ యువకుల సహకారంతో మొత్తం 34,500 నగదు సేకరించి మృతిని చెందిన కుటుంబానికి అందజేశారు ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ తమ గ్రామంలో ఎవరైనా అనుకోని ప్రమాదాలు అనారోగ్యము లేదా ఇతర ఆపదల్లో చిక్కుకుంటే సహాయం చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు కులమత రాజకీయ భేదాలు లేకుండా గ్రామ ఐక్యతతో ప్రతి కుటుంబానికి అండగా నిలబడతామని వారు స్పష్టం చేశారు అదేవిధంగా గ్రామ సర్పంచ్ బత్తుల బాలరాజు మాట్లాడుతూ గ్రామ యువకుల సేవా భావన అభినందనీయమని పేర్కొన్నారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా



గ్రామంలో ఐక్యత మరింత బలపడుతుందని భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. గ్రామ యువకులు చేసిన ఈ మానవత సహాయాన్ని గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గ్రామ సర్పంచ్ బత్తుల బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ విజయవంతం

**-ప్రతిభ చాటిన విద్యార్థులు**

**-అభినందించిన జిల్లా ప్రెసిడెంట్ తెప్ప శ్రీనివాస్**

**నాగర్ కర్నూలు :- ఫిబ్రవరి 07ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గీతాంజలి కిడ్స్ పాఠశాలలో శనివారం తైక్వాండో జిల్లా అధ్యక్షుడు తెప్ప శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకుతైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ నిర్వహించారు.ఈ టెస్ట్లో 40 మంది విద్యార్థులు పాల్గొని పంచెస్,బ్లాక్స్,పుంసే,కిక్స్,ఫైట్ విభాగాలో ఉత్తమ ప్రతిభనుప్రదర్శించి బెల్టులను,సర్టిఫికెట్లను సాధించారు.ఈటెస్టులో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు జిల్లాతైక్వాండో అధ్యక్షుడు తెప్ప శ్రీనివాస్,గీతాంజలికిడ్స్ పాఠశాల డైరెక్టర్లు సి.నరేష్,మురళి,రాయ్,సరిత,గీతాంజలి కిడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రిన్సీ జార్జ్ చేతుల మీదుగా విద్యార్థులకు బెల్టులను,సర్టిఫికెట్స్ అందజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లాతైక్వాండో ప్రెసిడెంట్ డాక్టర్ తెప్ప శ్రీనివాస్,జిల్లా తైక్వాండో జనరల్ సెక్రెటరీ రవికుమార్,ట్రెజరర్ మాస్టర్ స్వాతి పాల్గొన్నారు.




# విజయం వైపు దూసుకుపోతున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి

**4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పేపర్ ఖాదర్ బాషా**

**4వ వార్డ్ ఇంచార్జి కారంగి బ్రహ్మయ్య**



**కొల్లాపూర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బలపరిచిన 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పేపర్ ఖాదర్ పాషా. 4వ వార్డులోని ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి అశేష స్పందన వస్తు ప్రజలు ఆదరిస్తూ ఆశీర్వదిస్తూ అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపిస్తామని హామీ ఇస్తున్న ఓటర్లు. వార్డులోని ఓటర్లుతో మమేకమై ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థి పేపర్ ఖాదర్ పాషా. టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని, ఇచ్చిన సంక్షేమ పథకాలను 4వ వార్డు ప్రజలకు వివరిస్తూ విజయం వైపు ముందుకు దూసుకుపోతున్న పేపర్ ఖాదర్ పాషా. టిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పేపర్ ఖాదర్ బాషా, 4వ వార్డు ఇంచార్జ్ కారంగి బ్రహ్మయ్య, మాజీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ ఖాజా, షాబుద్దీన్, బంకలి మద్దిలేటి, భోగ్యం రామ్ చందర్ నాయుడు, మాజీ సర్పంచ్ దశరథం, రవీందర్ గౌడ్, శ్రీను, రాముడు, నాగేష్, రాజు, వార్డులోని బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మహిళలు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యూరియా యాప్ తో రైతులు సానుకూలంగా ఉన్నారు

**-ప్రస్తుతం జిల్లాలో 14 వేల బస్తాల నిల్వలు**

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్: ఫిబ్రవరి 06 ప్రజా జ్యోతి**

యూరియా యాప్ ద్వారా రైతులు సానుకూలంగా ఉన్నారని ప్రస్తుతం జిల్లాలో 14 వేల బస్తాల యూరియా నిల్వలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ సంతోష్ అన్నారు.యూరియా యాప్ మొదలైనప్పటి నుంచి నేటి వరకు సుమారు 24 వేల మంది రైతులు 1.2 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేశారని,స్మార్ట్ ఫోన్లు లేని రైతులు ఏఈఓ ను సంప్రదించి యూరియాను బుక్ చేసుకోవాలన్నారు. ప్రస్తుతం 14 వేల బస్తాల యూరియా నిల్వలున్నాయని ఈ ఆసంగి సీజన్లో నేటి వరకు రైతులకు 6.5 లక్షల బస్తాలు యూరియా పంపిణీ చేయడం జరిగిందని ఇది గత యాసంగి కంటే రెండు లక్షల బస్తాలు అధికంగా ఉందని మొక్కజొన్న పంట గతయాసంగికంటే 60% అధికంగా 1.25 లక్షలఎకరాలలో సాగు అయినందువలనయూరియా అమ్మకాలు కూడా 50%పెరిగాయని కలెక్టర్ అన్నారు. పెరిగినడిమాండ్ కు అనుకూలంగా యూరియా పంపిణీ జరుగుతుందని,ఈ నెలలోకూడా వివిధకంపెనీల ద్వారాయూరియాజిల్లా కు రానున్నందున వ్యవసాయధికారులు రైతులకు అందుబాటులో ఉండి రైతులకు సరిపడా యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని,డీలర్లు యూరియా అమ్మకాలు యాప్ మరియు పి.ఓ.ఎస్ యంత్రాల ద్వారా మాత్రమేయూరియా పంపిణీ చేయాలని అధిక ధరలకు యూరియా అమ్మినా,ఎరువుల పంపిణీలో నిబంధనలు ఉల్లంఘించినాలైసెన్సులను రద్దు చేస్థామని కలెక్టర్హెచ్చరించారు.



# కాంగ్రెస్ మోసానికి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పండి

**మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయడం అంటే మోరిలో వేసినట్లే**
**చేయి గుర్తుకు ఓటు వేయడం అంటే వారి మోసానికి, హామీల వైఫల్యానికి ఓటు వేసినట్లే**
**11వ తేదీన కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కి బుద్ధి చెప్పండి**
**బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**





**కొల్లాపూర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారత రాష్ట్ర సమితి పార్టీ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం అంటే వారి ప్రజా వ్యతిరేక విధానాలకు ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యానికి మరియు వారు చేసిన 420 వాగ్దానాల మోసానికి మద్దతు ఇవ్వడమేనని ఆయనపేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ తన మొండి వైఖరిని వీడాలంటే ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రచారంలో భాగంగా కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికలలో 19 వార్డులలో పోటీ చేసిన భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున నిలబడిన అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అభ్యర్థులను గెలిపిస్తారని మనవి మాజీ ఎమ్మెల్యే.ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిపిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీని ఇప్పుడే అడ్డుకోకపోతే ఆ పార్టీ మరింత రెచ్చిపోయి ప్రజలను పీడిస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే అవినీతి అక్రమాలు మరియు స్కాములతో ఆ పార్టీ ప్రతిష్ట మసకబారిందని ఆయన విమర్శిం చారు.అదేవిధంగా భారతీయ జనతా పార్టీపై కూడా ఆయన మండిపడుతూ బీజేపీకి ఓటు వేయడం అంటే అది వృథా చేయడమేనని మీ ఓటు మోరిలో వేసినట్లే అన్నారు.ఆ పార్టీ కేవలం ఎన్నికల సమయంలోనే కనిపిస్తుందని ఎద్దేవా చేశారు ఎన్నికల ముందు కులమతాల పేరుతో ఓట్లు వేయించుకొని ఒట్టు పెట్టించుకుని పదవులు పొంది మాయమవుతుందన్నారు.

గత 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఒక్క రూపాయి కూడా అదనంగా ఇవ్వలేదని కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కొల్లాపూర్ కు పరిశ్రమల పేరుతో కొల్లాపూర్ లో ఉన్న నిరుద్యోగ యువత ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న పరిశ్రమలు వస్తాయి అని ఎదురుచూస్తున్న యువత కేంద్ర ప్రభుత్వానికి శక్తి ఆ పార్టీకి లేదని విమర్శించారు. బీజేపీ కేవలం కులమత రాజకీయాలకే పరిమితమైందని ఆయన ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలను మోసం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఇస్తామన్న నెలకు 2500 రూపాయలు మరియు 400 రూపాయల పెన్షన్ వంటి హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.కొల్లాపూర్ లో బతుకమ్మ చీరలను అన్ని గ్రామాలకు కొద్ది మంది మహిళలకు చీరలు ఇవ్వడం మిగతా మహిళలకు ఇవ్వకపోవడం చాలా విడ్డూరంగా ఉంది అని మాట్లాడారు.కాంగ్రెస్ నేతలకు ఈ మునిసిపాలిటీ ఎన్నికల్లో తగిన సమాధానం చెప్పాలని ప్రజలను కోరారు. మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు బడ్జెట్‌లో భారీ కేటాయింపులు చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చే కొద్దిపాటి డబ్బులకు లోబడకుండా మన సొంత పార్టీ అయిన భారత రాష్ట్ర సమితి పార్టీ తరుపున నిలబడిన కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# 41వ డివిజన్‌లో లక్ష్మి నరేష్ ప్రచారం

- కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ ఘాటు విమర్శలు
-ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలపై ఆరా..
-పరిష్కారమే లక్ష్యమని హామీ



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 41వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మి నరేష్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీలు, బస్తీలు, ప్రధాన వీధుల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకుని తమ పార్టీ విధానాలను వివరించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మి నరేష్ మాట్లాడుతూ, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు కాలేదని, అభివృద్ధి పనులు నిలిచిపోయాయని విమర్శించారు. ప్రజలకు అందాల్సిన సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇస్తే డివిజన్‌ను ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తామని, ప్రతి సమస్యకు ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొని మద్దతు తెలిపారు. డివిజన్‌లో లక్ష్మి నరేష్ ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఎన్నికల వేళ 41వ డివిజన్‌లో పోటీ మరింత రసవత్తరంగా మారుతోంది.

# 24వ డివిజన్‌లో కాంగ్రెస్‌కు బ్రహ్మరథం

**రాధ గోవర్ధన్ గౌడ్ చేసిన అభివృద్ధి పనులే బలం...**
**కాలనీల్లో వెల్లువెత్తుతున్న ఓటర్ల మద్దతు**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుమ్మడాల రాధకు రోజురోజుకూ ప్రజల ఆదరణ పెరుగుతోంది. డివిజన్ అంతటా కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం నెలకొనగా, ఓటర్లు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. అభ్యర్థి భర్త గోవర్ధన్ గౌడ్ విఘ్నేశ్వర కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడిగా, సీనియర్ జర్నలిస్టుగా స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ఈ మద్దతుకు ప్రధాన కారణమని ప్రజలు పేర్కొంటున్నారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, సీసీ రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, దేవాలయాల అభివృద్ధి వంటి పలు ప్రజాప్రయోజన కార్యక్రమాలను ముందుండి అమలు చేసినట్టు స్థానికులు గుర్తు చేస్తున్నారు.కార్పొరేటర్‌గా గుమ్మడాల రాధ ఎన్నికైతే ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి సహకారంతో విఘ్నేశ్వర కాలనీతో పాటు శ్రీరామ్ కాలనీ, మధురనగర్, నాగేంద్రనగర్, ఎస్ఆర్ నగర్ కాలనీలను సమగ్రంగా అభివృద్ధి చేసి ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతారనే నమ్మకం ఓటర్లలో బలంగా వ్యక్తమవుతోంది. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రణాళికాబద్ధంగా పనిచేస్తామని ఆమె హామీ ఇచ్చారు.డివిజన్ అభివృద్ధినే అజెండాగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ అభ్యర్థికి ఈసారి గట్టి మద్దతు లభిస్తుందన్న అంచనాలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఎన్నికల వేళ 24వ డివిజన్‌లో కాంగ్రెస్ జోరు స్పష్టంగా కనిపిస్తోంది.



# 28వ డివిజన్‌లో గౌసియా బేగం ఇంటింటి ప్రచారానికి ప్రజల ఘన స్పందన

**- బ్యాటరీ టార్చ్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి...**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 7: ( ప్రజా జ్యోతి )**

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ 28వ డివిజన్‌లో కార్పొరేటర్ అభ్యర్థి గౌసియా బేగం గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆమె తరఫున భర్త జమీల్ నాయకత్వంలో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతూ ప్రజల నుంచి విశేష స్పందన పొందుతోంది.డివిజన్‌లోని ప్రతి గల్లీ, కాలనీని సందర్శిస్తూ ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల లోపాలను ప్రజలు వివరించగా, వాటికి ప్రాధాన్యంగా పరిష్కారాలు చూపిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జమీల్ మాట్లాడుతూ, గౌసియా బేగం ఎప్పుడూ ప్రజల మధ్యే ఉండే నాయకురాలని, అందుబాటులో ఉంటూ సేవ చేయాలనే నిబద్ధతతో పనిచేస్తారని తెలిపారు. మహిళల అభివృద్ధి, పేదల సంక్షేమం, యువత సమస్యల పరిష్కారమే ఆమె ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మరోసారి అవకాశం ఇస్తే డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని అన్నారు.ఇంటింటి ప్రచారంలో భాగంగా బ్యాటరీ టార్చ్ గుర్తుకు



ఓటు వేసి గౌసియా బేగాన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో మద్దతు తెలుపుతుండటంతో ప్రచార బృందంలో మరింత ఉత్సాహం కనిపిస్తోంది. ఎన్నికల వేళ దగ్గరపడుతున్న కొద్దీ 28వ డివిజన్‌లో గౌసియా బేగం ప్రచారం వేగం పుంజుకుని చర్చనీయాంశంగా మారింది.

## ప్రధాన రోడ్డు పై మృత్యుపాషాలు

నాగర్ కర్నూల్ :ఫిబ్రవరి 08ప్రజా జ్యోతి

బిజినపల్లి మండల పరిధిలోని వెలుగొండ కాలనీ కల్వర్టు సమీపంలో ప్రధాన రోడ్డుపై వెలసిన భారీ గుంతలతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గతంలో ఇక్కడ ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి స్థానికు రావేదన వ్యక్తం చేస్తున్నారు. మహాశివరాత్రి వేళ కర్ణాటక ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు,కాలి నడకన వచ్చే భక్తుల రతి ఎక్కువగా ఉంటుందని తక్షణమే అధికారులు స్పందించి గుంతలను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.